ప్రేమ కథ

బెంగాలీమూలం :
శ్రీ వనఫూల్

అనువాదం :
శ్రీ దండమూడి మహీధర్

"బోల్ హరి, హరిబోల్!"*

నిశ్శబ్దంగా ఉన్న నిశీథంలో మేమంతా ముందుకు సాగిపోతున్నాం. నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ రమేశ్ బాబు నన్ను ఉద్దేశించి అన్నారు.

"మీరు లోలోపల నన్ను తిట్టుకుంటున్నారు కదూ?"

నేనన్నాను—"అబ్బే! అలాంటిదేమీ లేదండీ!"

"అయితే మంచిదేలెండి!" అంటూ ఆయన చెప్పుకుపోయారు.

"మీరు అతిథిగా మా ఇంటికి రావటమేమిటి, వచ్చిన వ్యక్తిని శవయాత్రలో సహాయ పడవలసిందిగా అడగటమేమిటి—అంతా ఆశ్చర్యమైన విషయం! నా అతిథిసత్కారమిలా ఉంది!... కాని మీకు శ్రమఇవ్వక తప్పలేదు! మనుష్యుల్ని పిలిస్తే ఎవరూ రాలేదు!...ఏం చెయ్యమంటారు చెప్పండి!"

"ఇంత చిన్నవిషయానికి మీరిలా బాధపడాలా? నేను కాలేజీలో చదువుకునేరోజుల్లో శవాల్ని చాలాసార్లు మోశాను; అది మా కోర్సులో ఉందిలెండి! కనుక నాకిదేమీ కొత్తకాదు!"

హరీంద్రబాబు మధ్యలోనే అందుకున్నారు—"సరేలెండి, ఏదో శిష్టాచారంకోసం పలుకుతున్నారు, మీరీ మాటలు!... సరేగాని—కాలక్షేపంకోసం ఏదైనా ప్రేమకబుర్లు చెప్పండి! ఇంకా శ్మశానం చాలాదూరం ఉంది! శ్యామ్‌బాబూ!...మీరేమయినా చెప్పండి!"

మా అందరిలో—శ్యామ్‌బాబుగారే కొంచెం వయస్సు మళ్లిన మనిషి! ఆయనన్నారు—"నా జీవితంలో ప్రేమఘట్టాలు లేకపోలేదు; కాని అవన్నీ నాకిప్పుడు సరిగా స్మరణకు రావటంలేదు! అయినా నా దృష్టిలో ప్రేమకూ, ఆల్‌జీబ్రాకూ భేదంఅట్టే లేదు. వయస్సులో ఉండగా చాలా చాలా చేశాను; వాటిలో ఒకటీ ఇప్పుడు గుర్తుకు రావటంలేదు...మీరు ప్రేమగొడవలు ఎత్తుతూంటే కొంపదీసి—ఆ జబ్బు మళ్లీ నాకు అంటుకుంటుందేమోనని భయపడుతున్నాను!"

"బోల్ హరి, హరిబోల్!"

హరీంద్రబాబు శ్యామ్‌బాబును వదిలేసి చంద్రబాబును పట్టుకున్నారు. "ఇదుగో చందర్‌దా! ఏదో ఒకటి మాకు విన్పించాల్సిందే! పైలాపచ్చీసుగా తిరిగినవ్యక్తి మీరు! కానివ్వండి. శ్మశానం ఇంకా చాలాదూరం ఉంది!"

"బోల్ హరి, హరిబోల్"

చందర్‌బాబు చెప్పటం సాగించాడు—"నేను పైలా పచ్చీసుగా తిరిగినమాట నిజమేగాని—నేను నా ప్రేమ ఉదంతాలు మాత్రం మీకు వినిపించలేను! కారణమేమిటంటే: నేను ప్రేమను డబ్బూ, బహుమానాలూ ఇచ్చి ఖరీదుచేశాను. కనుక నా మనస్సుమీద ఎలాంటి ప్రేమప్రభావమూ పడలేదు! నాకు రాణీ, రోజీ, వినోదిని, నయనతార—అంతా ఒకేరీతిగా కన్పించారు. నన్ను వదిలెయ్యండి!"

"బోల్ హరి, హరిబోల్!"

అప్పుడు హరీంద్రగారు రమేశ్ బాబుగారిని ప్రశ్నించారు—"ఏమండీ! మీ స్టాకులో ఏమైనా ప్రేమకథ లున్నాయా? ఉంటే బయటికి లాగండి!:

"స్టాకు చెయ్యటానికి నాకు అవకాశం చిక్కితే గదండీ?... క్లాసు పుస్తకాలు కంఠస్థం చేసి చేసి పరీక్షలో ప్యాసయ్యాను. నా విద్యార్థి జీవితంలో పరీక్షలకోసం చదువుకోవటం వినా మరో పని చేయలేదు. అయితే పెళ్లి చేసుకున్నాక మాత్రం మా ఆవిడను ప్రేమించాను. దాని ఫలితంగా నాకు నలుగు రాడపిల్లలు! ఇదీ నా కథ" అన్నారు రమేశ్ బాబు.

"బోల్ హరి, హరిబోల్!"

కొన్ని క్షణాలు గడిచాక రమేశ్‌బాబు అన్నారు—"ఇప్పు డిప్పుడే మళ్లీ నాకు ప్రేమించాలనే కోరిక పుడుతోంది. కాని టైమెక్కడండీ? ఉదయం లేచినదగ్గర్నుంచి ఆఫీసుకు వెళ్లే హడావిడిలో ఉంటాను; సాయంత్రం ఇంటికి రావటంతోటే నాలుగు మెతుకులు నోట్లో వేసుకొని వెంటనే కాళ్లుచాపుకొని పడుకో బుద్ధి వేస్తుంది! మరి మీ స్టాకులో ఏమీ లేవంటారా?"

"బోల్ హరి, హరిబోల్!"

హరీంద్రబాబు 'హు హు' అంటూ విగ్గరగా నవ్వారు—"డాక్టరు నన్ను పరీక్షచేసి 'నీ గుండెలో ఏదో రోగముంద'ని చెప్పినప్పటినుంచీ—ఎవరితోనూ సంబంధం పెట్టుకోకూడదనే నిర్ణయానికి వచ్చాను. పైగా నా మొహంమీద స్ఫోటకపుమచ్చలున్నాయి! ఇలాంటివాణ్ణి ఏ పిల్ల ప్రేమిస్తుందనుకోను? అయితే ప్రేమకలాపాలకు సంబంధించిన కబుర్లంటేమటుకు చెవి కోసుకుంటాను! ఏదీ ఎవరైనా విన్పించండి!"

"బోల్ హరి, హరిబోల్!"

ఉన్నట్టుండి హరీంద్రబాబుగారు నావేపుతిరిగి నాతో అన్నారు—"ఇదుగో చూడండి—మీతో నాకట్టే పరిచయం లేదనుకోండి. మీ జీవితంలో ఏవైనా మధుర ఘట్టాలుంటే—దయచేసి మాకు విన్పించండి! ఏదో కాలక్షేపంకోసం!"

---

* బెంగాలులో శవయాత్ర సందర్భంలో ఇలా అంటూ నడుస్తారు.

"బోల్ హరి, హరిబోల్!"

జీవితంలో నాకు స్త్రీలతో పరిచయం కలగలేదని కాదుగాని ఆ పరిచయాలను గురించి చెప్పడం అంటే ఎందుకో సిగ్గనిపించింది! ఏదో ప్రసంగం దాటవేయాలనే ఉద్దేశ్యంతో నే నన్నాను. "ఈ సందర్భంలో ఇలాంటి కబుర్లు విన్పించటం ఏమి బావుంటుందండీ! ప్రేమకథలకంటే — దయ్యంకథలు చెప్పుకుంటే బావుంటుంది!"

మా అందరిలోకీ పెద్దవాడైన శ్యామ్‌బాబుగారు నాకు సమాధానంగా పలికారు. "నా దృష్టిలోమాత్రం ఈ రెండూ సమానమే! అయినా మీరు విన్పించే దేదో ప్రేమకథే విన్పించండి!"

ఇక నాకు తప్పిందికాదు—"నేను యం. ఏ. పూర్తిచేసిన రోజులవి! తిరిగివద్దామని మా మామగారి ఊరెళ్ళాను. వాళ్ళింట్లో ఒక చదువురాని పనిపిల్ల ఉంది. దాన్ని నేను ప్రేమించాను. ఆ అమ్మాయికి వయస్సు ఆట్టేలేదు; చూట్టానికి అప్సరసలావుండేది! పేరు కుసుమ. కుసుమ బాలవితంతువని తరువాత తెలిసింది. అలాంటి నిష్కళంకమైన ప్రతిమను నే నెక్కడా చూడలేదు!"

"బోల్ హరి, హరి బోల్"

వసంతకుసుమాకరం.

అతిమూత్రము.
మధుమేహము (DIABETES)
మొదలగు వ్యాధులను,
పోగొట్టి బలము నిచ్చును.

వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం

ఎంతలూరు. ఆలమూరుపోస్టు. తూర్పుగోదావరి జిల్లా

[illegible] ముఖ్యపట్టణములలో 38 బ్రాంచిలు కలవు

హైదరాబాద్ బ్రాంచి:
712, సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్స్.
హైదరాబాద్, (ఆంధ్రప్రదేశ్)

"ఒకరోజున అవకాశంచూసి నా మనస్సులోని మాట వెలువరించాను! నిన్ను ప్రేమిస్తున్నానని చెప్పాను. 'అయితే ఏమిటి?' అంది. అర్ధరూపాయి బిళ్ల ఒకటి ఆమెచేతిలో ఉంచబోయాను; తిరస్కరించింది."

"బోల్ హరి, హరిబోల్!"

"మరికొన్ని రోజులు గడిచాయి! ఆ పిల్లచుట్టూ చక్కర్లు కొట్టాను. అయితే మా మామ, అత్త ఉన్నప్పుడుమాత్రం కొంచెం జాగ్రత్తగా మసులుకొనేవాణ్ణి! ఒకరోజున వాళ్ళింటికి వెళ్ళాను. ఇంట్లో ఆ పిల్ల ముసలిపినతల్లిమాత్రం వుంది. అతిలేమి అనుభవిస్తున్నారు. మరోరోజుకూడా వెళ్లాను. మా మామ, అత్తా—ముఖర్జీగారింటికి వెళ్ళారు. ఇంట్లో ఎవరూ లేరు. ఒంటరిగా కుసుమ మాత్రం ఉంది!"

హరీంద్రబాబు గొంతెత్తి పలికారు—

"బోల్ హరి, హరి బోల్."

"—ఆరోజున తెలుసుకున్నాను. ఆమెకూడా నన్ను ప్రేమిస్తోందని! ఆమె చకిత నయనాలు, కంపిస్తున్న పెదవులూ చూసి, నా స్వప్నం సఫలమయిందని భావించాను! ఆ సమయంలో నేను తలుచుకున్న విధంగా కావటానికి అవకాశం వుంది; కాని నే నా అవకాశాన్ని ఎందుకో వినియోగించుకోలేక పోయాను. ఆమె కంపిస్తున్న పెదవుల్ని కోమలంగా ముద్దుకొని ఊరుకొన్నాను."

"బోల్ హరి, హరి బోల్!"

అంతటితో నే నా కథను నిలిపివేశాను. కాని హరీంద్రబాబు ఊరుకోలేదు, "ఆతరువాత ఏం జరిగింది?" అని ప్రశ్నించారు.

"ఆతరువాత ఏమీ జరుగలేదు. ఈ రహస్యం బయటపడుతుందేమో నని భయపడి అక్కడినుంచి నేను వచ్చేశాను. కుసుమను నేను మళ్ళీ చూడలేదు. అయితే తరువాత తెలిసిన విషయ మేమిటంటే, నేనువచ్చాక ఆ అమ్మాయి మా మామగారింట్లో పని మానేసిందట!"

"బోల్ హరి, హరి బోల్!"

శ్మశానం దగ్గరైంది. శవాన్ని కిందికి దింపాం. అంతా చితి పేరుస్తున్నాం. శవం మొహంమీద ఉన్న గుడ్డను తొలగించి చితిమీద పెట్టబోతూ ఉండగా చూసి "కొంచెం ఆగండి, ఆగండి!" అన్నాను నేను. రమేశ్ బాబుగారివేపు తిరిగి—"ఈ అమ్మాయి మీ ఇంటి కెందుకు వచ్చిందండీ?" అని అడిగాను ఆదుర్దాగా!

"రెండురోజులకు పూర్వం ఈ పిల్ల మా పశువులచావిట్లో కన్పించింది. ఎవరినో వెదుక్కుంటున్నదట! ఇతర వివరాలు అడిగి తెలుసుకునేలోపల ఆ అమ్మాయి శాశ్వతనిద్రలో నిమగ్నమై పోయింది. ఏమిటి సంగతి?"—అన్నారు రమేశ్ బాబు!

పోడి నేను శాలివిగ్రహంలా ఉండయాను.